పరిశుభ్రత (తుహూర్) విశ్వాసం (ఈమాన్) లో సగభాగం. 'అల్- హమ్దు లిల్లాహ్' (అల్లాహ్ కే సకల పొగడ్తలు, కృతజ్ఞతలు శోభిస్తాయి) త్రాసును నింపుతుంది. 'సుబ్హానల్లాహ్' (అల్లాహ్ పరమ పరిశుద్ధుడు) మరియు 'అల్-హమ్దు లిల్లాహ్' ఆకాశానికి మరియు భూమికి మధ్య ఉన్న ఖాళీని నింపుతాయి

అబూ మాలిక్ అల్ హారిథ్ ఇబ్నె ఆసిమ్ అల్ అష్'అరీ రదియల్లాహు అన్హు ఉల్లేఖన, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "పరిశుభ్రత (తుహూర్) విశ్వాసం (ఈమాన్) లో సగభాగం. 'అల్-హమ్దు లిల్లాహ్' (అల్లాహ్ కే సకల పొగడ్తలు, కృతజ్ఞతలు శోభిస్తాయి) త్రాసును నింపుతుంది. 'సుబ్హానల్లాహ్' (అల్లాహ్ పరమ పరిశుద్ధుడు) మరియు 'అల్-హమ్దు లిల్లాహ్' ఆకాశానికి మరియు భూమికి మధ్య ఉన్న ఖాళీని నింపుతాయి. నమాజ్ మన హృదయాలకు, ముఖాలకు వెలుగును ఇస్తుంది. దానధర్మం మన విశ్వాసానికి ఒక స్పష్టమైన రుజువు. కష్టాలలో సహనం ఒక ప్రకాశవంతమైన ఒక మార్గదర్శకం, ఒక కాంతి. ఖుర్ఆన్ నీకు అనుకూలంగా లేదా నీకు వ్యతిరేకంగా సాక్ష్యం ఇస్తుంది. ప్రతి మనిషి ఉదయం లేచి వెళ్ళిపోతాడు, తన ఆత్మను (స్వర్గానికి లేదా
నరకానికి) అమ్ముకుంటాడు, ఆ తర్వాత దాన్ని విముక్తి చేస్తాడు లేదా దాన్ని నాశనం చేసుకుంటాడు."
[ప్రామాణికమైన హదీథు] [ముస్లిం నమోదు చేసినారు:]

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయాలు తెలియజేస్తున్నారు: భౌతిక పరిశుద్ధత వుదూ మరియు గుసుల్ ఆచరించుట ద్వారా లభించును. నమాజు కొరకు వుదూ చేసి ఉండుట ఒక షరతు. ‘అల్-హందులిల్లాహ్’ అని పలుకుట అంటే ‘సకల స్తోత్రములు కేవలం అల్లాహ్ కే చెందుతాయి’ అని పలుకుట మరియు అల్లాహ్ ను అత్యంత పరిపూర్ణమైన గుణగణాలతో, లక్షణాలతో కీర్తించుట – తీర్పు దినము నాడు సత్కర్మల త్రాసులో తూచబడుతుంది మరియు అది సత్కర్మల త్రాసును నింపివేస్తుంది. మరియు ‘సుబ్’హానల్లాహి వల్’హందులిల్లాహి’ (అల్లాహ్ పరమ పవిత్రుడు మరియు సకల స్తోత్రములు ఆయనకే చెందుతాయి) అని ఈ రెండు పదాలను కలిపి ఉచ్ఛరించుట భూమ్యాకాశాల మధ్యన ఉన్న అంతటినీ నింపివేస్తుంది. అలాగే ‘నమాజు కాంతి’, అంటే అది అతని హృదయములో కాంతి, అతని ముఖములో కాంతి, అతని సమాధిలో కాంతి అలాగే తీర్పు దినమున అది అతని కొరకు కాంతి అని అర్థము. ఇంకా ‘దానము చేయుట ఒక సాక్ష్యము’ అంటే దానము చేయుట అనే గుణము ఇస్లాంలో అతని విశ్వాసములో అతనియొక్క నిజాయితీ, నిష్కపటత్వము లకు నిదర్శనం. ఈ గుణము కపట విశ్వాసిలో కనపడదు. ఎందుకంటే దానగుణమును అలవర్చుకునే వారికి ఇస్లాం చేసే వాగ్దానములలో కపట విశ్వాసికి నమ్మకం ఉండదు. మరియు ‘సహనము వెలుగు’ – అంటే దైనందిన జీవితములో ఎదురయ్యే చింత, వేదన, వ్యాకులత, కోపము, విద్వేషము, శత్రుత్వము మొదలైన వాటి నుండి తనను తాను ఆపుకొనుట, సహనము వహించుట. వెలుగు అనేది, సూర్యకాంతి వలే తనతో పాటు మంటను వేడినీ తీసుకుని వస్తుంది. సహనం వహించుట అనేది చాలా కష్టమైనది. ఎందుకంటే అందులో స్వయంతో పోరాటం, స్వీయ ఆత్మతో పోరాటం ఉంటాయి. ఆత్మ ఉత్తేజ పరిచే కోరికల నుండి తనను తాను బందీ

చేసుకోవలసి ఉంటుంది. అందుకనే సహనం వహించే వ్యక్తి ఎప్పుడూ వెలుగును కలిగి ఉంటాడు, మార్గదర్శనం కలిగి ఉంటాడు, మరియు ఎల్లప్పుడూ సత్యము పై ఉంటాడు. అలాగే అతడు అల్లాహ్ యొక్క విధేయతకు సంబంధించిన విషయాలలో సహనం కలిగి ఉంటాడు. అల్లాహ్ యొక్క అవిధేయతకు దారి తీసే విషయాల పట్ల సహనం కలిగి ఉంటాడు. విధిలిఖితం, పూర్వనిర్దిష్టం వలన కలిగే కష్టాలు, బాధల పట్ల సహనం కలిగి ఉంటాడు. మరియు ఖుర్’ఆన్ నీ పక్షమున ఒక సాక్షి, దానిని అనుదినము పఠిస్తూ దానిపై ఆచరిస్తూ ఉన్నట్లయితే; అలాగే ఖుర్’ఆన్ నీకు వ్యతిరేకంగా ఒక సాక్షి, ఒకవేళ దాని పారాయణం చేయకుండా మరియు దానిపై ఆచరించకుండా వదిలి వేసినట్లయితే. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలు ప్రతిరోజూ ఉదయమే తమ నిద్రల నుండి లేస్తారు, ఉరుకులు పరుగులతో తమతమ ఇళ్ళను వదిలి తమతమ పనల కొరకు బయలుదేరుతారు అని తెలియజెసారు. వారిలో కొంతమంది అల్లాహ్ యొక్క విధేయతలో నిజాయితీ కలిగి ఉంటారు, ఆయన విధేయతలో పటిష్ఠంగా నిలబదతారు. వారు తమను తాము నరకాగ్ని నుండి రక్షించుకుంటారు. మరి కొందరు సత్యమార్గము నుండి వైదొలగి అల్లాహ్ యొక్క అవిధేయతలో పడిపోతారు, తమను తాము నాశనం చేసుకుని నరకాగ్నిలో పడిపోతారు.

https://sunnah.global/hadeeth/te/show/66526